TUESDAY 14, MARCH 2006
ANDHRA JYOTHI




## అందర్నీ ఆకట్టుకున్న

# నీలిమారాజు నృత్య ప్రదర్శన

కంచరపాలెం, ఫిబ్రవరి 13 (ఆన్‌లైన్): సొగసైన ముఖ కవళికలు, ఆకట్టుకునే నృత్య విన్యాసాలతో కాకర్లపూడి నీలిమారాజు కూచిపూడి నృత్య ప్రదర్శన సాంస్కృతీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకున్నది. సోమవారం విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో ఆమె ప్రదర్శించిన నృత్యం ఆద్యంతం అలరించేలా సాగింది. ఆదిదేవుడు గణపతిని స్తుతిస్తూ తాండవనృత్యకరి గజనాం అంటూ భూపల రాగం హంసధ్వని ఆదితాళంతో ప్రారంభమైన ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన జయదేవ రచించని గీతా గోవిందలోని కృష్ణ లీలలను తెలుపుతూ రాగమల్లిక రాగం ఆదితాళంలో ఆలపించిన అష్టపదికి హావభావాలు ప్రదర్శిస్తూ చేసిన నృత్యం కళాభిమానులను ఓలలాడించింది. అలాగే శివుడు చేసే నృత్యాల్లో ప్రముఖంగా చెప్పుకునే ఆనందతాండవంను రాగమల్లిక రాగం ఆదితాళంలో ఆలపించగా నీలిమారాజు తన నృత్యభంగిమలతో



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వుడా విసి పిఎస్ఎన్ రాజు

ఆహూతులను ఆకట్టుకున్నది. ఇందేను వేచితి నిరా... శృతిరాగంలో, మిశ్రచాప తాళంలోను, కొలువైతి రంగసాయి...అనే కృష్ణ శాస్త్రి కీర్తనకు రమాప్రియ రాగం, పరులన్న మాట...కపి రాగం, రూపక తాళం, నీలమరశరీర....అంటూ తరంగానికి రాగమల్లిక రాగం ఆది తాళంలోను అలపించిన పలు కీర్తనలకు లయబద్ధంగా చేసిన నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ నృత్య ప్రదర్శనకు ఎస్ఎస్వి సత్యభాను నట్టువాంగం అందించగా, బి.వరహాలు గాత్రం, ఎ.సత్యవిషాల్-వయోలిన్, టి.అచ్యుత రావు-ఫ్లూట్, జి.వెంకట్రావు-మృదంగంతో సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని వుడా విసి పి. ఎస్. ఎన్.రాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

